# తొర్రూర్ మున్సిపల్ 16వ వార్డు కాంగ్రెస్ పార్టీ సమావేశం

### మాజీ కౌన్సిలర్ బిజ్జాల మాధవి అనిల్ కుమార్.



**తొలి సమయం తొర్రూరు జనవరి 3**

తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో మాజీ కౌన్సిలర్ బిజ్జాల మాధవి అనిల్ కుమార్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ సన్నాక సమావేశానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరైనారు. కార్యక్రమంలో అనిల్ కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే శశిని రెడ్డి టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో తొర్రూర్ మున్సిపల్ను అన్ని విధాల అభివృద్ధి చేసుకుందామని అన్నారు. 16వ వార్డు నుండి అఖండ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని అనిల్ కుమార్ కార్యకర్తలను కోరినారు.దీనికి కాంగ్రెస్ పార్టీ నాయకు లు అందరి సమన్వయంతో మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని దానికి అనుగుణంగా 16వ వార్డు నుండి అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలుపొందించాలని కార్యకర్తలను నాయకులు కోరినారు ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ 16 వార్డు కార్యకర్తలు తొర్రూర్ మున్సిపల్ నాయకులు పాల్గొన్నారు. సన్నాక సమావేశంలో పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్తినేని సోమేశ్వరరావు,తొర్రూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోమా రాజశేఖర్ మాజీ సర్పంచులు చాపల బాపిరెడ్డి ,పెదగాని. సోమయ్య, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్., గంజి విజయపాల్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్చైర్మన్ జిలుగు సురేందర్ రెడ్డి మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.




గౌరవనీయులైన ఆదివాసీ ఇలవేల్పుల పెద్దలకు, తలపతులకు, పూజారులకు , వడ్డెలకు, పేరంటాలకు, సమ్మక్క, నాగులమ్మ గద్దెల పూజారులకు, నమస్కారం!

జనవరి 11 ఆదివారం రోజున, కరకగూడెం మండలం, చిరుమళ్ళ సమ్మక్క తల్లి గద్దెల వద్ద, రాబోయే శ్రీ మేడారం సమ్మక్కసారలమ్మ కోయత్తుర్ ఇలవేల్పుల మహా సమ్మేళనం (2026) కు సంబంధించినసంసిద్ధత (ప్రిపరేటరీ) సమావేశం విశాలంగా నిర్వహించబడుతోంది.అని చిరుమల్ల సమ్మక్క తల్లి పుట్టు గద్దెల జాతర కమిటీ తెలియ జేసిన వివరాల ప్రకారంగా కార్యక్రమాల వివరాలు ఇలా ఉన్నాయిఆదివాసీ ప్రాంతంలోని వివిధ ఆదివాసీ దేవతల తలపతులు పూజారులు,వడ్డెలు ,ఆదివాసీ నాయకులు, యువతఅందరూ తప్పనిసరిగా పాల్గొనాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాం. అన్నారు ఇది మేడారం సమ్మేళనానికి పునాది!ఇది దేవతల అనుమతి తీసుకునే సందర్భం ఇది మన ఐక్యతను ప్రపంచానికి చూపే తొలి అడుగు!ఈ అత్యంత కీలకమైన సంసిద్ధత కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులుశ్రీమతి ధనసరి సీతక్క విచ్చేయుచున్నారు.ఈ సమావేశంలోమేడారం సమ్మేళనం నిర్వహణ విధానం ఇలవేల్పుల ఆహ్వాన ప్రక్రియ, రవాణా, పూజా సామాగ్రి, వేదికలు,సంస్కృతి పరిరక్షణ, యువత పాత్రఅన్నీ విస్తృతంగా చర్చించబడతాయి.ఈ పవిత్రమైన శ్రీ మేడారం సమ్మక్కసారలమ్మ సన్నిధిలో ,మన కోయత్తుర్ జాతి ఆత్మగౌరవానికి గుర్తింపుగా కోయత్తుర్ ఇలవేల్పుల మహా సమ్మేళనం జరగబోతోందని గర్వంగా ప్రకటిస్తున్నాము.ఈ సమ్మేళనం కేవలం ఇది మన మూలాల జ్ఞాపకం, మన దేవతల పిలుపు,మన భవిష్యత్ తరాలకు ఇచ్చే ఒక పవిత్ర హామీ! 2026 జనవరి 28, 29, 30 బుధ, గురు, శుక్రవారాల్లో, మేడారం గడ్డపై 250 కోయత్తుర్ ఇలవేల్పుల సమ్మేళనం నిర్వహించబోతున్నాం.తెలంగాణ రాష్ట్రంలోనే 150కి పైగా ఇంటి ఇలవేల్పులు, పక్క రాష్ట్రాలైనఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, మహారాష్ట్రలో ఉన్న మన ఇంటి వేల్పులు ఒక 100 మొత్తం కలిపి 250 పైగా వేల్పులు.అందరికీ జోడ కబురు ద్వారా ఆహ్వానం అందించబోతున్నాం.ప్రతి గద్దెకు సమ్మక్క తల్లి బండారంతో పాటు ఆహ్వానం! ఇది కేవలం పిలుపు కాదుఇది దేవతల ఆజ్ఞ! అన్నారుసమ్మేళనానికి వచ్చే ఇలవేల్పులు ఎవరూ ఇబ్బంది పడకూడదు.అందుకేఒక్కో మ్యాజిక్ వాహనంలో 20 మందితో బృందాలు, రవాణా ఖర్చుల భారం లేకుండా,ప్రతి బృందానికి ప్రత్యేక పాస్‌లు అందిస్తాం.మన దేవతల వద్దకు రావడానికిఎవరికీ ఆర్థిక అడ్డంకులు ఉండకూడదు ఇది మా సంకల్పం!చిలకల గుట్ట ఎదురుగా ఏర్పాటు చేసే సమ్మేళన వేదికలో, ప్రతి ఇలవేల్పుకు ప్రత్యేక స్టాల్ ఉంటుంది.ఆ స్టాల్‌లోఆ ఇలవేల్పు గుడ్డ చరిత్ర,పూజా విధానం, తరతరాల కథ అన్నీ తెలుగు, ఇంగ్లీష్ బుక్లెట్‌లతో, ఫ్లెక్సీ బోర్డులపై చూపిస్తాం.ఎందుకంటేమన పిల్లలు తెలుసుకోవాలి!మన చరిత్రను ఇతరులు కూడా గుర్తించాలి!ప్రతి ఇలవేల్పుకు పూజా సామాగ్రి కిట్ అందజేస్తాం.పసుపు కుంకుమఇప్పపువ్వు నూనెఇప్పపువ్వు గుగ్గిలంమన సంప్రదాయానికి అవసరమైన ప్రతి పవిత్ర వస్తువు!ఇది కేవలం కిట్ కాదుఇది మన దేవతలకు ఇచ్చే గౌరవం!ఆహారం విషయంలో కూడాఎవరూ ఇబ్బంది పడకూడదు వండుకునే వారికిబియ్యం, పప్పు, నూనె, ఉల్లిగడ్డలు, ఆలుగడ్డలు, ఉప్పు, కారం, కూరగాయలు. వండుకోలేని వారికిపూర్తి భోజన సదుపాయం!మన అతిథులు మన దేవతల ప్రతిరూపాలు!ఈ సమ్మేళనం ఒక చరిత్రగా మిగలాలి!అందుకేఆదివాసీ యువతతో డిజిటల్ మీడియా బృందం, కోయత్తుర్ ఇలవేల్పుల గుడ్డల చరిత్రపై వీడియోలు, డాక్యుమెంటరీలు, ఫోటోలు.ప్రభుత్వాలు చూడాలిదేశం తెలుసుకోవాలిఇది అతి ప్రాచీన ఆదివాసీ సంస్కృతి అని గుర్తించాలి!ఈ సమావేశంలో పాల్గొనే పేరంటాలకు పసుపు చీర, ఎరుపు జాకెట్, తలపతులకు తెలుపు కండువా, పూజారులకు ఎరుపుపసుపు కండువాలు అందిస్తాం.ఇది వస్త్రం కాదుఇది గౌరవం!ఇది సంప్రదాయం!కోయత్తుర్ సంస్కృతి పునరుద్ధరణలాగే,మిగిలిన 8 ఆదివాసీ తెగల సాంస్కృతిక పునరుద్ధరణ కూడా తెలంగాణ రాష్ట్రంలో జరగాలి.అందుకేప్రతి తెగ బృందాన్ని రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ప్రత్యేక బస్సుల్లో మేడారం జాతరకు ఆహ్వానిస్తాం! ఇది ఒక తెగ ఉద్యమం కాదుఇది ఆదివాసీ ఐక్యత మహోద్యమం! ఈ మూడు రోజుల సమ్మేళనానికిఒక్కో రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, ఒ రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణుదేవ్ వర్మహాజరయ్యేలా మంత్రి సీతక్క గారి ద్వారా, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఏర్పాట్లు చేస్తాం అన్నారు.ఎందుకంటేమన కోయతుర్ సంస్కృతికి జాతీయ స్థాయిలో గుర్తింపు కావాలి!మన ఆదివాసీ తెగల దేవతలకు రాజ్యాంగ గౌరవం రావాలి! అనే ఉద్దేశ్యంతో ఈ సమ్మేళనం నిర్వహించడానికి తలపతుల సహకారం తీసుకుంటున్నామని కోయ పున్నెం ధర్మ సంస్కృతి ప్రచారక్ చుంచు రామకృష్ణ తెలియచేశారు.ఈ సమ్మేళనంఇది మన ఆత్మగౌరవ పోరాటం అన్నారుఇది మన దేవతల పిలుపు అన్నారు ఇది మన పిల్లల భవిష్యత్తు అన్నారు

# భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే



### సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని ప్రభుత్వం

### మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరపాలి

**తొలి సమయం తొర్రూరు జనవరి 3**

తొర్రూరు మండల విద్యాశాఖ అధికారి తొర్రూర్ మరియు మండల ఉపాధ్యాయ సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా తొర్రూర్ మండలంలోని ప్రాథమిక,ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో పనిచేయుచున్న 20 మందిమహిళా ప్రధాన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి మహంకాళి బుచ్చయ్య మాట్లాడుతూ భారత దేశంలో మహిళలు చదువుకు దూరంగా ఉండే సమయంలో సావిత్రిబాయి పూలే గారు బాలికలకు విద్య తప్పకుండా ఉండాలని ఉద్దేశంతో భారతదేశంలోనే మొట్టమొదట సారీ బాలికల కోసం పాఠశాలను ప్రారంభించింది.ఎన్ని ఒడిదొడుకులు ఎదురైనా బాలికల విద్యను అందించి ఎంతో మందిని తీర్చిదిద్దడం జరిగింది వారి కష్టఫలమే నేడు ఎంతో మంది బాలికలు చదువుకొని విద్యావంతులై, ఎన్నో ఉన్నత స్థానాలను అధిరోహించారు మరియు సామాజిక కార్యకర్తగా పనిచేసి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. నేడు ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న ప్రతి ఒక్క ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సావిత్రిబాయి పూలే ఆశయాలకు అనుగుణంగా బాలికల విద్యను బలోపేతం చేసి ఉన్నతంగా తీర్చిదిద్దేల కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, ముత్తిలింగం, అనంతరెడ్డి ,రఫీ,తిరుమలేష్,శ్రీనివాస్,సురేందర్,దర్గయ్య, అరుణ్ కుమార్, సంపత్ రంజాన్ మరియు,సన్మాన గ్రహీతలు ,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, లు కల్పన, వీణ, భాస్కర్, రమేష్ లు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# ఆర్టీఓ సంఘం వెంకట పుల్లయ్యని మర్యాదపూర్వకంగా కలిసిన బూర్గంపాడు ప్రెస్ క్లబ్ మీడియా డెవలప్మెంట్ సొసైటీ సభ్యులు

**తొలిసమయం, భద్రాచలం, జనవరి 3 :**




భద్రాద్రి జిల్లా భద్రాచలం మండలం రవాణా శాఖ యూనిట్ అధికారి సంఘం వెంకట పుల్లయ్య ని బూర్గంపాడు ప్రెస్ క్లబ్ మీడియా డెవలప్మెంట్ సొసైటీ బూర్గంపహాడ్ (రిజిస్ట్రేషన్ నెంబర్ 259/2025) అధ్యక్షుడు యడారి శివ రామకృష్ణ, సెక్రటరీ కేసుపాక రాజు, మర్యాదపూర్వకముగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి, మిఠాయితో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ సందర్భంగా వెంకట పుల్లయ్య మాట్లాడుతూ ముందుగా ప్రెస్ క్లబ్ కు నూతన అధ్యక్షులుగా ఎన్నికైన అధ్యక్షులు, సెక్రటరీకి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ నూతన సంవత్సరం మీకు మీ క్లబ్ సభ్యులకు ఎంతో ఉత్సాహాన్ని ఆనందాన్ని అందించాలని, అదేవిధంగా మీరు ఎన్నుకున్న వృత్తిలో మీ లక్ష్యాలను అధిరోహించాలని, ప్రజలకు ప్రభుత్వానికి వారదులుగా సమాజంలో పూర్తిస్థాయి బాధ్యతలు విలేకరులే పోషించాలని, ప్రభుత్వ ఫలాలను పేద ప్రజలకు అందేలా చూడాలని, ప్రజా సమస్యల పరిష్కారానికై పోరాడాలని, వార్తాపరంగా ప్రజలను చైతన్య పరచాలని తెలియపరచి, మీకు మీ కుటుంబాలకు మంచి జరగాలని కోరుకుంటూ మరి ఒకసారి బూర్గంపాడు ప్రెస్ క్లబ్ మీడియా డెవలప్మెంట్ సొసైటీ వారందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందించారు, ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు ఆర్ వెంకట్, బాబాజీ, రాజేష్, హరిశంకర్ తదితరులు పాల్గొన్నారు

# సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలు

### పాల్గొన్న ఆర్టీఓ సంఘం వెంకట పుల్లయ్య,

### కార్యాలయ సిబ్బంది

**తొలిసమయం, భద్రాచలం, జనవరి 3 :**

భద్రాద్రి జిల్లా భద్రాచలం రవాణా శాఖ యూనిట్ కార్యాలయంలో దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 195 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య మాట్లాడుతూ మహిళల బతుకుల్లో వెలుగులు నింపి ఆడపిల్లల చదువుల కోసం ఎంతో పోరాటం చేసి స్త్రీ అంటే ఇంటికి, వంటింటికే పరిమితం కాదు అంటూ అనేక అవమానాలు పడుతున్న మహిళల్లో చీకటి బతుకుల్లో వెలుగులు నింపి, భారతదేశ మొట్ట మొదటి మహిళ ఉపాధ్యాయురాలు అయి అనేక మంది దుష్టశక్తులను ఎదిరించి మహిళలకు పాఠశాలలు స్థాపించిన చదువుల తల్లి సావిత్రి భాయి పూలే అలాంటి మహిళ యొక్క గొప్పతనాన్ని అందరూ ఆదర్శంగా తీసుకునేటందుకు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహనీయురాలుని మదిలో తలచుకుంటూ ఘన నివాళులు అర్పిస్తున్నట్లు సంఘం వెంకట పుల్లయ్య తెలియజేశారు.





# ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవ సంబరాల నిర్వహణ




**తొలి సమయం శ్రీరంగాపూర్ జనవరి 3**

నేడు పీఎం శ్రీ శ్రీరంగాపూర్ ప్రాథమిక పాఠశాలలో శ్రీమతి సావిత్రి భాయి పూలే జయంతి సందర్భాన తెలంగాణ రాష్ట్ర మహిళా ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమాన్ని ప్రధానో పాధ్యాయులు శ్రీ మోహన్ రాజు. ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. ఇట్టి సందర్భంగా పాఠశాలలో విధులు నిర్వహి స్తున్న మహిళా ఉపాధ్యాయులను పూలమాల మరియు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఇట్టి సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్‌రాజు మాట్లాడుతూ మహిళావిద్యకు శ్రీమతి సావిత్రి భాయి పూలే దంపతులు విశేష కృషి చేశారని తెలిపారు. నాడు ఎన్నో అవమానాలు, కష్టాలు ఎదుర్కొని మహిళావిద్యకు వారు వేసిన బీజంతోనే నేడు మహిళలు స్వేచ్ఛగా చదువుకుంటున్నారని తెలిపారు. విద్యార్థులు కార్యక్రమ ఆవశ్యకత తెలిపేలా చక్కని పాటలు పాడారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు శ్రీ వసంతపురం రాజు. శ్రీ కే. దామోదర్ బాబు గారు, శ్రీమతి సమ్రీన్ బేగం బీసీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ శ్రీనివాస్. ప్రీ ప్రైమర్ ఉపాధ్యాయినిలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# గోనే సాల్మన్ రాజుకి చైర్మన్ పదవి ఇవ్వాలి



మహబూబాబాద్ మండల్ &టౌన్ పాస్టర్స్ ఫెలోషిప్ తెలంగాణ 33 జిల్లాల క్రైస్తవుల పక్షంగా అనేక సేవాకార్యక్రమాలు నిర్వహిస్తు క్రైసవ సమాజ అభ్యున్నతి కొరకు అహర్నిశలు ప్రయాస పడుతున్న గోనే సాల్మన్ రాజు గారి కి కార్పోరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలని మహబూబాబాద్ నియోజకవర్గ క్రైస్తవ నాయకులు కోరుతున్నారు. ఈసమావేశంలో జాన్ సమూయేలు, స్టీవెన్, దేవేందర్ పాల్,ఆంతోని పాల్, రామయ్య పాల్, ఎలీషా రాజు,జి వై రెడ్డి, కుమార్,రాంప్రభు, జక్కయ తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మాతా సావిత్రి భాయి పూలే 194వ జన్మదిన వేడుకలు



**తొలి సమయం శ్రీరంగాపూర్ జనవరి 3**

భారత దేశ మొట్ట మొదటి మహిళ ఉపాధ్యాయురాలు అణగారిన వర్గాల జీవితాలలో వెలుగులు నింపిన ధీరశాలి . జన్మదిన వేడుకలు అంబేద్కర్ యువజన సంఘం సహాయ కార్యదర్శి జెమ్మన్న. రాముడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో శ్రీరంగాపూర్ గ్రామ ఉప సర్పంచ్ కల్యాణ్కరి ఖాజా మాజీ ఎల్లస్వామి 1/4/5 వార్డు మెంబర్ లు పుష్పలత. అంజి భాస్కర్ అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్ బీఎస్పీ సీనియర్ నాయకుడు బీసన్న భరత్ మహేశ్వరి అయ్యన్న నాగరాజు అలీం గ్రామ యువకులు పాల్గొనడం జరిగింది

# త్రీ టౌన్ సీఐకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు దూడపాక శివ



**తొలిసమయం, కొత్తగూడెం, జనవరి 3 :**

నూతన సంవత్సరం సందర్భంగా మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు దూడపాక శివ త్రీ టౌన్ సీఐ శివప్రసాద్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.